34)వరాళి/అమీర్కల్యాణి

ప॥ ఇసుక పాతర యిందుకేది కడగురుతు। రసికుడ నన్ను నింత రవ్వ శాయ నేటికి ॥

చ॥ బయలు వలె నుండును పట్టరాదు వలపు। మొయిలి వలె నుండును ముద్దు శాయరాదు।
నియతము లేదిందుకు నేరిచిన వారి సొమ్ము। క్రియ యెరుంగు తా నన్ను గెరలించ నేటికి ॥

చ॥ గాలివలె బారుచుండు కానరాదు మనసు। పాలవలె బొంగుచుండు పక్కన నణగదు।
యేలీలా గెలువరాదు యెక్కితే యేనుగ గుజ్జు। లోలోనే మమ్ము నింత లోచి చూడనేటికి ॥

చ॥ వెన్నెలే కాయుచు నుండు వింతగాను వయసు। అన్నిటా వసంత ఋతువై యుండ బోదు।
వున్నతి శ్రీవేంకటేశుడుండ నుండ జవి బుట్ట। మన్నించె యింక మారు మాటలాడ నేటికి ॥